మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పెద్దమందడి మండలంలో రహదారుల నిర్మాణానికి రూ.7.85కోట్లు మంజూరు..

**ఎంపీపీ తూడి మేఘారెడ్డి, జిల్లా రైతు బంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి**

**ముఖ్యమంత్రి, మంత్రులు నిరంజన్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావుకు మండల నాయకుల కృతజ్ఞతలు..**



ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి,డిసెంబర్ 09 ప్రభాతవార్త:** పెద్దమందడి మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా మరియు ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల నిర్మాణానికి జీఓ ఎమ్ఎస్ 406, 407 ద్వారా రూ.7.85కోట్లు మంజూరైనట్లు ఎంపీపీ తూడి మేఘారెడ్డి, జిల్లా రైతు బంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. అల్వాల నుండి వయా మంగంపల్లి సోలీపూర్ వరకు నిర్మించే రోడ్డుకు రూ.2.62కోట్లు, అమ్మపల్లి క్రాస్ రోడ్డు నుండి కావలి గుడిసెల వరకు రూ.70లక్షలు, అమ్మపల్లి నుండి చెరువుకొమ్ము తాండా వరకు మరో రోడ్డు నిర్మాణానికి మరో రూ.50లక్షలు, అల్వాల నుండి మంగంపల్లి, గట్లఖానాపురం వరకు రూ.1.86లక్షలు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మెన్ విష్ణువర్దన్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు రాజ ప్రకాష్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వేణుయాదవ్ నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్యులు దైవానికి ప్రతిరూపం..

- **రూ.10 ఫీజుతో వైద్యం అందించే మహానుభావులూ ఉన్నారు అలాంటి గొప్ప వైద్యులను స్ఫూర్తిగా తీసుకోవాలి**
- **వైద్య విద్యార్థులు గ్రామీణ ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలి**
- **తెలంగాణ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి మెడికల్ కళాశాల మనదే**
- **మెడికల్ కళాశాల వార్షికోత్సవంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్**



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మంత్రిని గజమాలతో సన్మానిస్తున్న మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 09 ప్రభాతవార్త :** తెలంగాణ రాకముందు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 4 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండేవని, 70 ఏళ్లలో మన రాష్ట్రానికి ఒకే ఒక మెడికల్ కళాశాల వచ్చిందని తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కెసిఆర్ సహకారంతో మొట్టమొదటి కళాశాల మహబూబ్‌నగర్‌లోనే ఏర్పాటు చేసుకున్నామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని అప్పన్నపల్లి వద్ద ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల వార్షికోత్సవానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్య విద్యార్థులు మంత్రిని గజమాలతో సత్కరించి గ్రూప్ ఫొటో దిగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెడికల్ కళాశాల మంజూరు కాకముందే స్థలాన్ని గుర్తించి సిద్దంగా ఉంచుకున్నామని,ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి మెడికల్ కళాశాలను తెచ్చుకుని రెండేళ్లలోనే పూర్తి చేసుకున్నామని, మూడో సంవత్సరం నుండి పీజీ సీట్లు కూడా తెచ్చుకున్నట్లు మంత్రి తెలిపారు. ఉస్మానియా, గాంధి తర్వాత రాష్ట్రంలో మంచి పేరున్న మెడికల్ కళాశాల మహబూబ్‌నగర్ అని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రెండున్నర వేల నుండి 3 వేల మంది మెడికల్ విద్యార్థులను, 1400ల మంది పీజీ డాక్టర్లను తయారు చేస్తున్నామని, 170 మంది సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్లను దేశానికి అందిస్తున్నామని, దేశానికి సరిపడే సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు మన రాష్ట్రం నుండే వెళ్తున్నారని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాకు ఇదివరకే నర్సింగ్ కళాశాల మంజూరు కాగా, కొత్తగా డెంటర్ కళాశాల కూడా రానుందని ఆయన అన్నారు. వైద్య విద్యార్థులు డాక్టర్ వృత్తిని దైవానికి ప్రతిరూపంగా భావించాలని, సేవా దృక్పదంతోనే చదువుకోవాలని, ఇతరులకు సేవను అందించడంలో మదర్ థెరిసా, డా. ఏపిజే అబ్దుల్ కలాంలను ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి కోరారు. ప్రతి విద్యార్థి గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలందించే ధ్యేయంతో చదువుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి వైద్య విద్య అందిస్తున్నదని, అందువల్ల సమాజానికి కూడా తమవంతు సేవ చేయాలన్న తలంపుతో విద్యార్థులు మెడికల్ విద్యనభ్యసించాలని కోరారు. ఇప్పటికే కేవలం రూ. 10 నామమాత్రపు ఫీజు తీసుకుని అద్భుతమైన వైద్యసేవలు అందించే పెద్ద పెద్ద డాక్టర్లు కూడా ఉన్నారని, ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి సూచించారు. పేదలకు వైద్య సేవలను - మిగతా2లో..

ఢిల్లీ ఎర్రకోటపై బీఆర్ఎస్ జెండా ఎగరాలి..

# దేశానికే దిశానిర్దేశం కావాలి..

**దేశంలోని మానవ వనరులను ప్రకృతిని సమర్ధవంతంగా ఉపయోగించుకొని ముందుకుసాగాలి..**

**వ్యవసాయం పై 60% ఆధారపడిన కేంద్రానికి ఆ రంగంపై విధివిదానం లేదు..**

**తెలంగాణ సంక్షేమ పథకాలు దేశమంతటా అమలు కావాలి..రైతు తలెత్తుకొని నిలబడాలి..**

**బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రకటన..**



సీఎం కేసీఆర్‌తో కలిసి బీఆర్ఎస్ జెండా ఎగరవేసే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 09 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ దేశానికే దిశానిర్దేశం కావాలని ఢిల్లీ ఎర్రకోటపై ప్రధాని హోదాలో కేసీఆర్ బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని, దేశంలోనే మానవ వనరులను, ప్రకృతి వనరులను సమర్ధవంతంగా ఉపయోగించుకొని ముందుకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు దేశాన్ని పాలించిన పార్టీలకు రాజకీయ విధివిధానాలు తప్ప వ్యవసాయ విధానాలు కార్మిక, విదేశాంగ, వాణిజ్య, వైద్య, ఉద్యోగ విధానాలపై ఒక స్పష్టమైన ఆలోచన లేకపోయిందని ఆయన విమర్శించారు. 60% జనాభా ఆధారపడిన వ్యవసాయ రంగం పట్ల కేంద్రానికి - మిగతా2లో..

# హైదరాబాద్ టు కొత్తకోట..

**వనపర్తి జిల్లాలోని సీఎంఆర్ గోదాంలకు హైదరాబాద్ రేషన్ బియ్యం అక్రమ రవాణా..**

**హైదరాబాద్‌లో మున్న.. వనపర్తిలో సతీష్ కుమార్ వ్యాపారీ మిల్లుపేరు బయటికి రాకుండా మేనేజ్ చేసుకున్న వ్యాపారులు..**

**పూర్తి స్థాయిలో విచారణ జరిపితే బయటికి రానున్న రేషన్ మాఫియా..**



రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని అదుపులోకి తీసుకున్న కొత్తకోట పోలీసులు

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 09 ప్రభాతవార్త:** పౌరసరఫరాల శాఖలో అవినీతి రాజ్యం ఏలుతుంది. రేషన్ బియ్యం అక్రమ రవాణా విషయంలో ఈ శాఖలోని కొందరు అధికారులే కీలకపాత్ర పోషిస్తున్నట్లు తాజా ఘటనలు తెలియజేస్తున్నాయి. ఇటీవల నెలలోపే పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో 270 క్వింటాళ్లతో చేవెళ్ల నుండి శ్రీరంగాపురం మండల కేంద్రానికి అక్రమంగా రేషన్‌బియ్యం తరలిస్తున్న లారీని అదుపులోకి తీసుకొని డీఎస్ఓ సుదర్శన్ కేసు నమోదు చేసిన సంఘటన మరువక ముందే -మిగతా2లో..

# వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్పించాల్సిందే..

**కేంద్రం మొదటి నుంచి ఈ అంశంలో నిర్లక్ష్యం వహిస్తోంది**

**వాల్మీకుల స్థితిగతులపై చెల్లప్ప కమిటి నివేదిక కూడా వచ్చింది**

**మరోసారి అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపిస్తాం**

**తెలంగాణ మాదిరి దేశ వ్యాప్తంగా వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహించాలి**

**వాల్మీకులకు ఎస్టీ హోదాకోసం దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలిపిన మంత్రి**



దీక్ష విరమింపజేసి నిమ్మరసం ఇస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 09 ప్రభాతవార్త :** సామాజికంగా ఎంతో వెనుకబడిన వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై కేంద్ర ప్రభుత్వం మొదటి నుంచి పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బడుగు, బలహీన వర్గాల పట్ల మొదటి నుంచి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పక్షపాతం చూపుతూనే ఉందని ఆయన విమర్శించారు. వాల్మీకి బోయలను ఎస్టీలలో చేర్చాలని డిమాండ్ చేస్తూ మహబూబ్‌నగర్ టిటిడి కళ్యాణ మండపం వద్ద చేపట్టిన దీక్షాశిబిరాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి సందర్శించి వాల్మీకి నాయకుల దీక్షకు మద్దతు తెలిపి వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.

**ఎస్టీల్లో చేర్చే అంశం పూర్తిగా కేంద్రానిదే...**

వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చే అంశం కేంద్రం పరిధిలోని అంశమని అయినప్పటికి తెలంగాణ ఈ అంశానికి ప్రత్యేక ప్రాధాన్యమిస్తుందని మంత్రి వెల్లడించారు. వాల్మీకి బోయల స్థితిగతులపై చెల్లప్ప కమిటి వేయగా కమిటి నివేదిక సైతం అందిందని తెలిపారు. వాల్మీకులను ఎస్టీల్లో చేర్చే అంశంపై మరోసారి తీర్మాణం చేసి కేంద్రానికి పంపుతామని ఇప్పటికే కెసిఆర్ ప్రకటించిన అంశాన్ని మంత్రి గుర్తు చేశారు. వాల్మీకుల కోసం హైదరాబాద్‌లో ఆత్మగౌరవ భవనానికి ఎంతో విలువైన స్థలం నిధులను ఇచ్చిన ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుందని తెలిపారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు కేవలం 100 గురుకులాలు ఉంటే ప్రస్తుతం 1000 గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదన్నారు. బడుగు, బలహీన వర్గాల పట్ల ఉన్న చిత్తశుద్దికి ఇది నిదర్శనమన్నారు.

**దేశవ్యాప్తంగా వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహించాలి...**

తెలంగాణ ఏర్పడిన తర్వాతే వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. రామాయణం రచించి ప్రపంచానికి రామరాజ్యం గురించి వెల్లడించిన వాల్మీకి మహర్షి జయంతిని దేశవ్యాప్తంగా కూడా అధికారికంగా నిర్వహించాలని మంత్రి డిమాండ్ చేశారు.ఒక కుల వృత్తంటూ లేని వాల్మీకి బోయలకు ఏ రంగంలో ప్రావీణ్యం ఉంటే ఆ రంగంలో వారికి అండగా ఉండి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వాల్మీకి బోయల సమస్యలపై ముఖ్యమంత్రి కెసిఆర్‌తో మరోసారి వ్యక్తిగతంగా చర్చించి అన్ని సమస్యల పరిష్కారానికి తమవంతు ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు.

**ఓబిసి మంత్రిత్వశాఖ కూడా ఏర్పాటు చేయలేదు...**

ఓబిసిలకు కనీసం ఒక మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయకుండా కేంద్రం అణగారిన వర్గాల పట్ల పూర్తి వివక్ష ప్రదర్శిస్తోందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ, బిసి జనగణన విషయంలో కేంద్రం తీరును ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. పైసా ఖర్చులేని బిసి జనగణన విషయంలో కేంద్రం పూర్తిగా పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి,మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, మార్కెట్ కమిటి ఛైర్మన్ రహమాన్, కౌన్సిలర్ రామ్ లక్ష్మణ్, వాల్మీకి బోయ నాయకులు పాల్గొన్నారు.

## సమయపాలన తప్పనిసరి:కలెక్టర్

**ఆర్డీఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష**



రిజిస్టర్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట,డిసెంబరు 09 ప్రభాతవార్త :** కార్యాలయానికి సిబ్బంది అధికారులు సమయానికి చేరుకోవాలని సమయ పాలన పాటించాలని శుక్రవారం ఉదయం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఆకస్మిక తనిఖీ సందర్భంగా సిబ్బంది గైర్హాజరు ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్డీఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఆర్డీఓ చాంబర్ కార్యాలయంలోని వివిధ విభాగాలను తిరిగి పరిశీలించారు. అనంతరం అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి సిబ్బంది లేకపోవడంతో అక్కడున్న డిటి ద్వారా సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. కొందరు సిబ్బంది సెలవు పెట్టినవారి సెలవు మంజూరు పత్రాలను పరిశీలించి మిగతావారు గైర్హాజరు కావడం జరిగిందన్నారు. అనుమతులు లేకుండా సెలవులపై వెళ్లరాదని ముందస్తు సమాచారాన్ని వారి కార్యాలయ అధికారికి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు.

## జాతీయస్థాయికి ఎంపికైన పెద్దపల్లి పాఠశాల విద్యార్థి అంజి



అంకితను అభినందిస్తున్న డీఈఓ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలంలోని పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి జీహెచ్ అంజి జాతీయస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు, రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన రాయాలగండి కేజీబీవీ విద్యార్థిని అంకితలను జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, సెక్టోరియల్ అధికారి సతీష్‌కుమార్‌లు అభినందించారు.జనవరి3 నుంచి 7వ తేదీవరకు ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో జాతీయస్థాయి కళా ఉత్సవపోటీలు నిర్వహిస్తున్నారని,అయితే జిల్లా నుంచి జానపద నృత్యంలో సీహెచ్.అంజి జాతీయ స్థాయిలో పాల్గొంటారన్నారు.

## రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**మల్దకల్,డిసెంబరు 09 ప్రభాతవార్త :** మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి (జాతర) సందర్భంగా గురువారం రాత్రి స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయ కొట్టి రథోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి అనేక మంది భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించారు. గద్వాల జిల్లాలోనే అతిపెద్ద జాతరగా పేరుగాంచినది మల్దకల్ తిమ్మప్పస్వామి జాతర. స్వామి దర్శనం కొరకు భక్తులు పోటెత్తారు. పురవీధుల్లో తిమ్మప్పస్వామి రథోత్సవంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. గత ఏడాదా కంటే భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఈ సంవత్సరం రైతులకు, ప్రజలకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉండాలి. సిరి సంపదలతో రాష్ట్రంతో పాటు గద్వాల అభివృద్ధి చెందాలని శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపిలు రాజారెడ్డి, విజయ్, కౌన్సిలర్లు నాగిరెడ్డి,దౌలు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిపారవశ్యంతో పులకించిన చిన్నరాజమూర్..!

- వైభవంగా అంజనేయస్వామి రథోత్సవం
- సాంప్రదాయరీతిలో కోనేరులో అవభృతస్నానం
- గజవాహనంపై తేరుమైదానికి వచ్చిన స్వామివారు
- రథంపై ఊరేగుతూ భక్తకోటికి స్వామివారి దర్శనం
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- దాసంగాలతో స్వామివారికి నైవేధ్యాలు



స్వామి వారి రథోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



స్వామివారి గజవాహనసేవ నిర్వహిస్తున్న దృశ్యం





చిన్నరాజమూర్‌లో దర్శనానికి బారులుతీరిన భక్తులు



**దేవరకద్ర,డిసెంబరు 09 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శుక్రవారం భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలోని ప్రధానఘట్టమైన స్వామి వారి రథోత్సవాన్ని తెల్లవా రుజామున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామి వారి గజవాహనసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారిని గజవా హనపై దేవస్థానం చుట్టూ ఊరేగించారు. పురోహితుల వేధమంత్రాలు,సన్నాయి వాయిద్యాలు,భక్తుల హరినామశ్చరణల మద్య ఈ ఊరేగింపు ముందుకు కదిలింది. ఈ ప్రదిక్షణల అనంతరం స్వామి వారిని అదే గజవాహనంపై దేవస్థానం ముందున్న తేరుమైదానానికి ఊరేగింపుగా తీసుకవచ్చారు. అనంతరం ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారిని శోభాయమానంగా అలంకరించిన రథపై ఊరేగించారు. బ్యాండు వాయిద్యాలు,భక్తుల హరి నామశ్చరణ,శివసత్తుల పూనకాలు,బాణాసంచ పేలుళ్ళ మద్య ఈ రథోత్సవం ముందుకు కదిలింది. పురోహితులు శాస్రోక్తంగా ఈ పవిత్ర ఘట్టాన్ని నిర్వహించారు. స్వామి వారి రథాన్ని లాగడానికి భక్తులు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా అలంకరణలో స్వామి వారు దేవస్థానం ఆవరణలో రథంపై ఊరేగుతూ భక్తకోటికి దర్శనమిచ్చారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన కొన్ని వేల మంది భక్తులు స్వామి వారి రథోత్సవాన్ని కనులారా తిలకించి తన్మయం చెందారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్,ఫౌండర్ ట్రస్టీ గోపాలచారి,మేనేజర్ ప్రసాద్‌లతో పాటు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా పవళింపుసేవ..**

రథోత్సవం అనంతరం దేవస్థానంలో స్వామి వారి పవళింపుసేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రథోత్సవం అనంతరం స్వామి వారిని దేవస్థానంలోకి తీసుకవచ్చి ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలతో సర్వాంగసుందరంగా అలంకరించిన ఊయలలో స్వామి వారిని ఉంచి ఈ కార్యక్రమాన్ని నయనానందంగా నిర్వహించారు. స్వామి వారిని ఊయలలో పరుండబెట్టి వివిధ దైవగీతాలను ఆలపించారు. - మిగతా2లో..

## నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలి...

**తెలంగాణ రైతు సంఘం డిమాండ్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో మిర్చి పంట వేసిన రైతులు కల్తీ విత్తనాలు సాగు చేయడం వల్ల పంట పూర్తిగా తెగులుకు గురై నష్టపోయారని, నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అడిషనల్ కలెక్టర్‌కు ఎస్.మోతిలాల్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో



బిజనపల్లి, నాగర్‌కర్నూల్, తాడూర్, తెల్కపల్లి, అమ్రాబాద్ మండలాల్లో మిర్చి పంట వేసిన రైతులు తార బి ఏఎస్‌ఎఫ్ ఆర్మూర్ దామిని కంపెనీల విత్తనాలు సాగు చేయడం వల్ల పంటలకు పూర్తిగా తెగులు సోకి తామర వైరస్ రావడంతో పంటలు పూర్తిగా ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.1లక్ష పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వే చేసి నష్టపరిహారం చెల్లించకుంటే జిల్లా వ్యాప్తంగా మిర్చి రైతులను సమీకరించి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపాల్, లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటేష్, నాయకులు కాశన్న, మల్లేష్, శ్రీశైలం, నీరేష్, రైతులు తదితరులు ఉన్నారు.

## సమస్యల సుడిగుండంలో ఆశ్రమ పాఠశాలలు..

**ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆర్డీఓకు వినతి**

**కల్వకుర్తి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ఆశ్రమ పాఠశాలలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.తారాసింగ్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఆశ్రమ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను, మౌలిక వసతులను కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీఓ రాజేష్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోని ఆశ్రమ సంక్షేమ వసతి గృహాలను శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరిశీలించామని, విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఎలాంటి సదుపాయాలు అందడం లేదని, వార్డెన్‌లు ఇష్టరాజ్యాంగ వ్యవహరిస్తున్నారని, విద్యార్థులకు మెను ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు. వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే త్వరలోనే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. వనతి పత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, అరవింద్, జిల్లా నాయకులు రామకృష్ణ, సుల్తాన్ తదితరులు ఉన్నారు.



## జై బిఆర్ఎస్... జైజై బిఆర్ఎస్

**మహబూబ్‌నగర్‌లో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు**

**బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్న నాయకులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 09 ప్రభాతవార్త :** ఉద్యమ నాయకుడు కెసిఆర్ ఆధ్వర్యంలో భారత్ రాష్ట్ర సమితి బిఆర్ఎస్ దేశంలో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతోందని ముడా ఛైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో గత రెండు ఎన్నికల్లో సాధించి ఘన విజయాలు బిఆర్ఎస్ పార్టీ దేశ వ్యాప్తంగా సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు తినిపించుకుని, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. జై బిఆర్ఎస్.. జైజై బిఆర్ఎస్, దేశ్‌కి నేత కెసిఆర్, జై భారత్ జైజై భారత్ అంటూ నినాదాలు చేశారు. బిఆర్ఎస్ పేరిట ఉన్న ఆంగ్ల అక్షరాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రదర్శించారు. ఉద్యమనేత కెసిఆర్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో రాబోయే అన్ని ఎన్నికల్లోనూ బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా నాయకులంతా పేర్కొన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజు, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ రాములు, పార్టీ నాయకులు శ్రీకాంత్‌గౌడ్, కౌన్సిలర్లు రవికిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మునూరుద్దిన్, పటేల్ ప్రవీణ్, షబ్బీర్, ఉమర్, అంజాద్, ఖాజాపాషా, మౌసిన్, చిన్న, హన్మంతు, లక్ష్మణ్‌నాయక్, కో ఆప్షన్ సభ్యుడు రామలింగం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## మంత్రి కేటీఆర్‌ను కలసిన ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర, డిసెంబరు 09 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో శుక్రవారం తెలంగాణభవన్‌లో ముఖ్యమంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కలిశారు. కేసీఆర్ చేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆల మర్యాదపూర్వకంగా కేటీఆర్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్‌తో కలసి సరదాగా ఎమ్మెల్యే ఆల సెల్ఫీదిగారు.



## టిఆర్ఎస్‌లో పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి

**ప్రగతి భవన్‌లో సీఎం కెసిఆర్ చేతుల మీదుగా**

**గులాబీ కండువా కప్పుకున్న చల్లా**

**ఇటిక్యాల, డిసెంబరు 09 ప్రభాతవార్త :** అలంపూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి శుక్రవారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరగా కెసిఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. 2004వ సంవత్సరంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొంది 2009 వరకు అలంపూర్ ఎమ్మెల్యేగా పనిచేశారు. అలంపూర్ నియోజకవర్గంలో ఆయనకు మంచి పట్టు ఉండడంతో వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని గెలిపించుకునేందుకు గాను మంత్రి నిరంజన్‌రెడ్డి చర్చలు జరిపి మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డిని టిఆర్ఎస్ పార్టీలో చేర్చుకోగా శుక్రవారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో ఆయన టిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రులు హరీష్‌రావు, నిరంజన్‌రెడ్డిలు ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.



టిఆర్ఎస్ పార్టీలో చేరిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి

## దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

**-అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**దేవరకద్ర, డిసెంబరు 09 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.



దేవరకద్రలో అలంకరణలో వాసవిమాత అమ్మవారు

**ఘనంగా కుంకుమార్చన..**

దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# డిసెంబర్ 25 లోపు ఖరీఫ్ సీఎంఆర్ రైస్ డెలవరి పూర్తి చేయాలి...

**- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్**

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 09, ప్రభాతవార్త: జిల్లాలోని రైస్ మిల్లర్లు గత సంవత్సరం ఖరీఫ్ రైస్ డెలవరి సీఎంఆర్‌ను డిసెంబర్ 25 లోపు పూర్తి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ సంబంధిత అధికారులను, రైస్ మిల్లు ప్రతినిధులను ఆదేశించారు. కస్టం మిల్లింగ్ రైస్ 2021-22 ఖరీఫ్ ఈ యేడాది కొనుగోలు చేసిన వరి రసీదులు నమోదు మరియు రైస్ డెలివరీలను ఎఫ్‌సీఐకి రోజు వారి రైస్ పంపిణీ సంబంధిత అంశాలపై సంబంధిత అధికారులు రైస్ మిల్లర్లతో శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వేగంగా ఎఫ్‌సీఐకి రైస్ అందించేలా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి ప్రతి రోజు 3వేల మెట్రిక్ టన్నుల రైస్ ఉత్పత్తి చేసి ఎఫ్‌సీఐకి పంపిణీ చేయాలన్నారు. గత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 80479 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు అందించామని, సీఎంఆర్



రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్

60,315 మెట్రిక్ టన్నుల రైస్ దించారని, ఇంకా 20164 మెట్రిక్ టన్నుల రైస్ డెలివరి చేయావలసి ఉందని, వీటిని డిసెంబర్ 25వరకు ఎఫ్‌సీఐకి సీఎంఆర్ పూర్తి చేయాలని రైస్‌మిల్లర్లను ఆదేశించారు. ఇంకా అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మిల్లర్లపై అసహనం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వర్షాకాలానికి సంబంధించి 9,400మెట్రిక్ టన్నుల రైస్‌ను అందించాలని ఎఫ్‌సీఐని ఆదేశించిందని, అందుకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ప్రతి రోజు 24 గంటలు మిల్లింగ్ చేసి గడువు సీఎంఆర్ రైస్ డెలవరి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి రైస్ మిల్లుకు రోజుకు 3వేల మెట్రిక్ టన్నుల రైస్ ఉత్పత్తి చేయాలని ఆయన ఆదేశించారు. మిల్లర్లు తమ లారీలను బియ్యం తరలించేందుకు మాత్రమే వినియోగించుకోవాలని అలా కాకుండా మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుంచి లారీల ద్వారా ధాన్యాన్ని తీసుకెళ్తున్నారని, తద్వారా టెండర్ దారుడికి అన్యాయం చేసిన వారమవుతామన్నారు. రైతులకు డబ్బులు అందించే విషయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ బాలరాజు, రైస్ మిల్లర్ల అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, మాజీ అధ్యక్షులు హకీం రాజేష్, సభ్యులు నవీన్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## చిన్నరాజమూర్ స్వామివారిని దర్శించుకొన్న ఎమ్మెల్యే ఆల..

**- కోయిల్‌సాగర్, అడవిఅజిలాపూర్‌లో పర్యటన**

**దేవరకద్ర, డిసెంబరు 09 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి వారిని గురువారం రాత్రి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలకు దేవస్థానం వద్ద గ్రామస్థులు, పురోహితులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ఎమ్మెల్యే ఆల ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి శేషవస్త్రంతో ఎమ్మెల్యే ఆలకు పురోహితులు సత్కరించారు. ప్రసాదాన్ని అందజేసి పురోహితులు ఎమ్మెల్యే ఆలకు ఆశిర్వచనం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవాల సందర్భంగా చేసిన ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. భక్తులతో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, కొండ భాస్కర్‌రెడ్డి ఉప్పరిసత్యం, నరేందర్‌రెడ్డి, మెడికల్‌షాపు రాము, బాలాగౌడ్, దేవస్థానం ఛైర్మెన్, ఫౌండర్ ట్రస్టీ గోపాలచారి, మేనేజర్ ప్రసాద్‌లతో పాటు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్ర మండలం చిన్నరాజమూర్‌లో స్వామి వారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఆల

**కోయిల్‌సాగర్, అడవిఅజిలాపూర్‌లో ఎమ్మెల్యే పర్యటన..** దేవరకద్ర మండలం కోయిల్‌సాగర్, అడవిఅజిలాపూర్ గ్రామాలలో గురువారం రాత్రి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కోయిల్‌సాగర్‌లో టీఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి నిరంజన్ వివాహవేడుకలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధువరులను ఆశిర్వదించారు. అలాగే అడవిఅజిలాపూర్‌లో పార్టీ సీనియర్ నాయకుడు అంజనేయులు ఇంటి వాస్తుపూజలో ఎమ్మెల్యే ఆల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, నాయకులు కొండశ్రీనివాస్‌రెడ్డి, కొండ భాస్కర్‌రెడ్డి ఉప్పరిసత్యం, నరేందర్‌రెడ్డి, మెడికల్‌షాపు రాము, బల్చుపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రధాత... సోనియమ్మ

**కల్వకుర్తి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రధాత, నాలుగున్నర కోట్ల ప్రజల తల్లి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి సోనియాగాంధీ పేరిట ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు తినిపించి సోనియామ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియాగాంధీ గ్రామీణాభివృద్ధి జరిగితేనే దేశ అభ్యున్నతి జరుగుతుందని భావించి దేశ వ్యాప్తంగా వలసల నివారణ కోసం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రూపొందించి పల్లెల్లో వెలుగు నింపిన నాయకురాలని వారుపేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరులో యువకుల బలిదానాలు, ఆత్మహత్యలను చూసి కన్న తల్లిలా చలించిపోయి అధికారం కోసం పాకులాడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశలను, అకాంక్షలను పునాదిగా మార్చి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర నిర్మాణం చేపట్టిన మాతృమూర్తి సోనియాగాంధీ అని వారు కొనియాడారు. సోనియాగాంధీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు రుణపడి ఉన్నారని, రాబోయే రోజుల్లో కృతజ్ఞతతో కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకు రావడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుడుముల చంద్రకాంత్‌రెడ్డి, గోపాల్, షాకేర్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## రైతు సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు రాముయాదవ్ ఆధ్వర్యంలో రైతు సమస్యల పైన స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ 2018 ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఒక లక్ష రుణమాఫీ వెంటనేమాఫీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన తెలంగాణలో అమలు చేయకపోవడం వల్ల చాలా మంది రైతులు నష్టపోతున్నారని, రాష్ట్రం తమ వంతు ప్రీమియం చెల్లించి ఫసల్ భీమా యోజనను అమలు చేయాలన్నారు. వడ్ల కొనుగోలు విషయంలో కూడా కేంద్రం మద్ధతు ధర ఇచ్చి సహకరిస్తున్న నేటి వరకు పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయకుండా రైతులను చాలా ఇబ్బందులకు గురి చేయడమే కాక హామాలీ పైసలు కేంద్రం ఇస్తున్న రైతుల వద్ద వసూలు చేయడం, అంతేకాకుండా తరువు తాలు పేరుతో నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు కేంద్రంలో రైతులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. ధరణి పోర్టల్‌లోని రైతు సమస్యలు చాలా ఉన్నాయని, తక్షణమే వాటిని పరిష్కరించాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, చందు, లోహిత్‌రెడ్డి, ఆంజనేయులు, శరచత్, బాలస్వామి తదితరులు ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కిసాన్‌మోర్చా సభ్యులు

## వైద్యులు దైవానికి ప్రతిరూపం..:మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మొదటి పేజీ తరువాయి భాగం...



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు

అందించేందుకు ముందుండాలని పిలుపునిచ్చారు. పాత కలెక్టరేట్ స్థానంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తున్నామని, నూతన కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించుకున్నామని, అక్కడ అన్ని రకాల సదుపాయాలతో పాటు, క్వార్టర్స్ కూడా నిర్మిస్తామని అన్నారు. రాష్ట్రంలో డాక్టర్ల జీతాలు పెంచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి సిఫారసు చేసిన మంత్రులతో తాను కూడా ఒకడిని అని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ మెడికల్ కళాశాల డైరెక్టర్ డా. రమేష్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాంకిషన్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, మార్కెట్ కమిటి ఛైర్మన్ అబ్దుల్ రహమాన్, డా. శామ్యూల్, డా. రామ్మోహన్, వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. కిరణ్, నవకళ్యాణి, సునంద, వైద్య కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షులు రిషికేష్, రమ్య తదితరులు ఉన్నారు.

## ఢిల్లీ ఎర్రకోటపై బీఆర్ఎస్ జెండా ఎగరాలి..దేశానికే దిశానిర్దేశం కావాలి..

మొదటి పేజీ తరువాయి భాగం...

ముందు చూపు లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశం అంతా అమలు కావాలని రైతులు తలెత్తుకొని నిలబడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచంలో అగ్రగామిగా ఉండాల్సిన దేశం పాలకులకు ముందు చూపు లేకపోవడంతో అన్నింట వెనకబడి పోయిందని అన్నారు. కేవలం 8ఏళ్ల కాలంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్ర భాగాన నిలిపారని ఆయన పేర్కొన్నారు.




టీఆర్ఎస్ భవనంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి బీఆర్ఎస్ జెండాను ప్రదర్శిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

## అమ్మవారికి వెండి హారతి బహుకరణ

**కల్వకుర్తి, డిసెంబర్ 09, ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యాకపరమేశ్వరి దేవీ అమ్మవారికి శ్రీమతి గంధం హైమావతి శంకరయ్యదంపతులు 10 తులాల వెండి హారతిని శనివారం ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో అమ్మవారికి బహుక రించారు. అమ్మవారికి వెండి హారతి బహుకరించిన హైమావతి శంకరయ్య దంపతులను ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అమ్మ వారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.



## హైదరాబాద్ టు కొత్తకోట..

మొదటి పేజీ తరువాయి భాగం...

గురువారం రాత్రి హైదరాబాద్ కు చెందిన మున్న అనే వ్యక్తి టీఎస్ 31 టీ 0861 నెంబర్ గల లారీలో 259 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని లోడ్ చేసి కొత్తకోటకు పంపిస్తుండగా కొత్తకోట చౌరస్తాలో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు కొత్తకోట ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి తెలిపారు. లారీ డ్రైవర్ శ్రీకాంత్ ను విచారించగా హైదరాబాద్ లో ఉండే సతీష్ అనే వ్యక్తి తీసుకెళ్లమంటే తీసుకువచ్చానని చెప్పినట్లు ఎంఫోర్స్‌మెంట్ డీటీ నందకిషోర్ తెలిపారు. ఇది ఇలా ఉండగా గత కొన్ని రోజులుగా వనపర్తి జిల్లాలోని కొందరు మిల్లర్లు ప్రభుత్వం ఇచ్చిన వరి ధాన్యాన్ని కార్ణటక, మహారాష్ట్ర, రాయ్‌చూర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అక్రమంగా విక్రయించి వాటి స్థానంలో హైదరాబాద్ నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి కస్టమ్స్ మిల్లింగ్ రైస్ (సీఎమ్‌ఆర్) వనపర్తి జిల్లాలోని ఎఫ్‌సీఐ సివిల్ సప్లై గోదాంలకు అక్రమంగా రవాణా చేస్తూ లక్షలు, కోట్ల రూపాయలు వెనక్కేస్తున్నారని తెలుస్తుంది. బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపేరు, మిల్లు పేరు బయటికి రాకుండా అధికారులను, పోలీసులను మేనేజ్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్న ఆటో, బొలేరో పట్టుబడితే కూపీ లాగి మిల్లులపై కేసులు నమోదు చేసే పోలీసులు ఈ లారీ విషయంలో ఎందుకు పూర్తి స్థాయిలో విచారణ జరపడం లేదని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. హైదరాబాద్‌లో పెద్దఎత్తున రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఉమ్మడి జిల్లాలోని పలు మిల్లులకు అక్రమంగా తరలిస్తున్నారు. ఏకంగా అక్రమ రేషన్ బియ్యం ఏజెన్సీనీ నిర్వహిస్తూ ఎవరికి ఎన్ని ఏసీకే లు అవసరం ఉంటే అంత మొత్తంలో సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. లారీ ఓనర్ మునవర్ పాష, హైదరాబాద్ బియ్యం వ్యాపారులు మున్నా, సతీష్ కుమార్, లారీ డ్రైవర్ శ్రీకాంత్ లపై కేసు నమోదు చేసి లారీ ని సీజ్ చేసి బియ్యాన్ని కొత్తకోట ఎమ్ఎల్ఎస్ స్టాక్ పాయింట్ లో దించడం జరిగిందని అన్నారు.

## భక్తిపారవశ్యంతో పులకించిన చిన్నరాజమూర్..!

మొదటి పేజీ తరువాయి భాగం...

అలాగే మహాఅలంకరణ, పంచామృతాభిషేకం, వివిధ పూజలు నిర్వహించారు.

**వైభవంగా అవభృతస్నానం..**

చిన్నరాజమూర్‌లో దేవస్థానం కోనేరులో స్వామి వారి అవభృత స్నానం పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని పల్లకిలో దేవస్థానం నుండి కోనేరు వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్ళి ఈ కార్యక్రమాన్ని పురోహితులు నిర్వహించారు. దైవనామాన్ని స్మరిస్తూ ఈ పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే స్వామి వారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సార్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని కూడ అలంకరించారు.



దేవస్థానం కోనేరులో స్వామివారి అవభృతస్నానం చేయిస్తున్న పురోహితులు



స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు

**భక్తిపారవశ్యంతో పులకించిన చిన్నరాజమూర్..**

ఆంజనేయస్వామి రథోత్సవంతో చిన్నరాజమూర్ భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. ఈ ఉత్సవాలకు జిల్లా ను ంచేగాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. దీంతో చిన్నరాజమూర్ జనసంద్రాన్ని తలపించింది. దేవస్థానం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా భక్తులు కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకొన్నారు. గ్రామంలో ఎక్కడ చూసిన భక్తులే కనిపించారు. స్వామి వారి ఉత్సవాల సందర్భంగా దేవస్థానం వద్ద వివిధ తినుబండారాలు, ఆటవస్తువులు, వంటసామగ్రి తదితర దుకాణాలు వెలిశాయి.

**దాసంగాలతో స్వామి వారిని నైవేధ్యాలు..** చిన్నరాజమూర్‌లో వివిధ ప్రాంతాలనుండి తరలివచ్చిర భక్తులు ఉపవాసదీక్షలతో వచ్చి స్వామి వారికి దాసంగాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. తీపివంటకాలతో స్వామి వారికి నైవాధ్యాలు సమర్పించారు. దీంతో దేవస్థానం పరిసరాలు భక్తులు కిటకిటలాడాయి. వివిద ప్రాంతాలనుండి భక్తులు బస్సులు, ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు, వివిద వాహనాలలో చిన్నరాజమూర్‌కు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవస్తానాన్ని వివిద రంగురంగుల విధ్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.

# లింగ వివక్షత లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - నాగర్‌కర్నూల్ అడిషనల్ ఎస్పీ.సీహెచ్ రామేశ్వర్



అవగాహన కల్పిస్తున్న నాగర్‌కర్నూల్ అడిషనల్ ఎస్పీ.సీహెచ్ రామేశ్వర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** లింగ వివక్షత లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాగర్‌కర్నూల్ అడిషనల్ ఎస్పీ.సీహెచ్ రామేశ్వర్ పిలుపునిచ్చారు. శుక్రవారం బిజనపల్లి మండలంలోని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగర్‌కర్నూల్ పోలీస్, బాలికల చైల్డ్ ఏంపవర్మెంట్ క్లబ్, మానవ అక్రమ రణవా విభాగం, షీ టీం పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ లింగ వివక్షత వ్యతిరేక ప్రచార ఉద్యమంలో నాగర్‌కర్నూల్ అడిషనల్ ఎస్పీ.సీహెచ్ రామేశ్వర్ పాల్గొని అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో బాలికలు, మహిళలపైన నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. నేరాలు, ఘోరాలు, ఆకృత్యాలు పెరగడం వల్ల బాధితుల సంఖ్య పెరుగుతుందన్నారు. బాలికలపైన, మహిళల పట్ల వివక్షత కొనసాగడం వల్లనే వారిపైన దాడులు, మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా దాడులు చేస్తూ వారి అభివృద్ధికి ఆటంకాలు, అవరోధాలు, అడ్డంకులు కలిగిస్తున్నారన్నారు. సమాజంలో మహిళలు, బాలికల పట్ల గౌరవం పెరిగినప్పుడు మాత్రమే వారి పట్ల వివక్షత ఉండదని అభిప్రాయపడ్డారు. వివక్షత లేని సమాజంలోనే హింసకు తావు ఉండదన్నారు. కార్యక్రమంలో షీం టీం ఇన్‌చార్జి విజయలక్ష్మి, స్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం వెంకటేశ్వర్లు, జీఈసీఓ సూర్య చైతన్య, టీచర్స్ సంపూర్ణ, చంద్రకళ, గాయత్రి తదితరులు ఉన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ అవిర్భావ సంబరాలు


బాణాసంచా కాలుస్తున్న టిఆర్ఎస్ నాయకులు

**నారాయణపేట, డిసెంబరు 9 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ్‌సాగర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా బాణాసంచాల పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు విజయ్‌సాగర్ మాట్లాడుతూ దేశ రాజకీయాలలో నవ శకానికి నాంది బిఆర్ఎస్ పార్టీ అని ఢిల్లీలో బిఆర్ఎస్ జెండా ఎగురవేసి తీరుతామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ భాస్కర్‌కుమార్, వెంకట్‌రెడ్డి, ఎంపిపి అమ్మకోళ్ల శ్రీనివాసులు, మండల ప్రెసిడెంట్ వి. రాములు, ప్రధాన కార్యదర్శి చెన్నరెడ్డి, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ కన్న జగదీష్, కౌన్సిలర్ గురులింగప్ప, బిఆర్ఎస్ నాయకులుకార్తీక్, గడ్డం వినోద్, రాంరెడ్డి, అలెనుర్ వినోద్, ప్రతాప్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, కొంకల్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి దామోదర్‌రెడ్డి, మండల ప్రెసిడెంట్ ఆశన్న, వెంకట్‌రెడ్డి, రవి అడ్వకేట్, కార్యకర్తలు పాల్గొన్నారు.



**వెల్దండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం తెలుపడంతో భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెందడంతో శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సంబురాలు నిర్వహించుకుంటున్నారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీ సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జయప్రకాష్, జంగయ్యాయాదవ్, గుత్తి వెంకటయ్య, రాములు, అంజయ్య, కుమార్, పత్యానాయక్, భీరయ్య, ఈశ్వరయ్య, గోపాల్‌నాయక్, అలీ, హరికిషన్, రంగయ్య, ప్రసాద్, నిరంజన్, యెన్నం.శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్, దేవేందర్, గజిని శ్రీను, శేఖర్, సత్యం, బాల్ జంగయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



**అచ్చంపేట డిసెంబర్ 9, ప్రభాతవార్త:** టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మార్చడంతో శుక్రవారం అచ్చంపేట పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గులాబి శ్రేణులు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపకాయాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మగౌడ్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో సీఎం కేసీఆర్ పాత్ర చాలా అవసరం ఉందని, టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మార్చి జెండాను ఆవిష్కరించడం యావత్ భారత్ ప్రజలు హర్షించదగిన విషయమన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందని, దేశంలో కూడా అదే విధంగా కేసీఆర్ పాత్ర ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బిక్యానాయక్, జెడ్పీటీసీ రాంబాబునాయక్, కౌన్సిలర్లు శివ, మనుపటేల్, సోమ్లు, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు, మాజీ చైర్మన్ తులసీరాం, రాజేశ్వర్‌రెడ్డి, శంకర్, గోపాల్, తిరుపతి, ఖలీల్, గోవర్ధన్, నాగరాజు తదితరులు ఉన్నారు.



**అమరచింత, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత్ రాష్ట్ర సమితిగా కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో గాంధీచౌరస్తా లో బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో బీఆర్ఎస్ పార్టీగా మార్చారని దేశంలో ఉన్న రైతులకు రైతుబంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్ అమలు చేస్తామని దేశంలో బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రి, ఎంపీపీ బంగారు శ్రీనువాసులు, మండ్ల రామకృష్ణ, కర్రెశ్రీను, గడ్డమీది శ్రీను, పోషన్న, అనిల్, బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్‌లో:** తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత్ రాష్ట్ర సమితిగా కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించిన సందర్భంగా మక్తల్ పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఎన్నికల్లో సాధించిన ఘన విజయాలు బిఆర్ఎస్ పార్టీ దేశ వ్యాప్తంగా సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నరసింహగౌడ్, మండల అధ్యక్షులు మైపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### -నాగర్‌కర్నూల డీఈఓ గోవిందరాజులు


విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకుంటున్న డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్9, ప్రభాతవార్త:** పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు దత్తత తీసుకొని 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేలా చూడాలని డీఈఓ గోవిందరాజులు పేర్కొ న్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని పెద్దకొత్తపల్లి మండలంలోని కల్వకోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు, కొల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీలను శుక్రవారం జిల్లావిద్యాశాఖ అధికారి యం.గోవిందరాజులు అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో ఆంగ్లం మరియు తెలుగు మాధ్యమాల 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. పాఠ్యాంశాల వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించే దిశలో ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రానున్న 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ఆయా పాఠశాలల్లో చేపడుతున్న మన ఊరు మన బడి పనులను, పాఠశాల రికార్డులను, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను డీఈఓ పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రుడునాయక్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## మున్సిపల్ పట్టణాలలో పేదలకు ఉపాధి పనులు కల్పించాలి

**వనపర్తి రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణం ఇందిరా నగర్ కాలనీ అంబేద్కర్‌భవనంలో ఎస్.అజయ్ అధ్యక్షతన సెమినార్ జరిగింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా మున్సిపల్ పట్టణాలలో పేదలకు పనులు కల్పించాలని, ప్రతి మనిషికి 200రోజుల పని దినాలు, రోజు కూలీ రూ.600 ఇవ్వాలని, భూమిలేని నిరుపేదలకు కూలీ బంద్ పథకం ని ప్రవేశ పెట్టి ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ. 30వేలు ఇవ్వాలని, రేషన్ షాప్ ల ద్వారా నిత్యవసర వస్తువులను ప్రతి రేషన్ కార్డుకు సరఫరా చేయాలని తదితర డిమాండ్లతో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ ను ఉద్దేశించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ డిసెంబర్ 29, 30, 31 తేదీలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలు ఖమ్మం జిల్లా జరగబోతున్నాయని తెలిపారు. మొదటి రోజు బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్ హాజరై మాట్లాడతారని, 30, 31 తేదీల్లో మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభల్లో వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేయబోతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా మున్సిపల్ పట్టణాలను, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాటి నుండి, గత మున్సిపల్ పట్టణాల్లో కూడా జాతీయ గ్రామీణ ఉపాధజ పథకం ద్వారా ఆ పట్టణాలలో నివసిస్తున్న 60% పైబడి పేదలకు ఉపాధి పనులు పెట్టకపోవడం మూలంగా పని లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నేడు మున్సిపల్ పట్టణ పేదలకు ఏర్పడిందని అన్నారు. రైతు బంధె పథకం భూమి ఉన్న వారికి వర్తిస్తుందని దీని మూలంగా ఆ రైతాంగానికి మేలు జరిగినా భూమిలేని వ్యవసాయ కూలీలకు కూడా కూలీ బంధు తీసుకొచ్చి ప్రతి కూలీ కుటుంబానికి సంవత్సరానికి రూ.30వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాకె. రేషల్ షాపుల ద్వారా బియ్యంతో పాటు నిత్యావసర సరుకులన్నీ వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఉచితంగా అందజేయాలని అన్నారు. ఖమ్మంలో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జి.చెన్నయ్య, జి.రవి, భాస్కర్, బాలయ్య, లక్ష్మీ, మణెమ్మ, చెన్నమ్మ, ఎల్లమ్మ, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వ స్వామి ఆలయ అభివృద్ధికి ముందుకొచ్చిన తిరుమల మహేష్

### ● స్వంత ఖర్చులతో గుడి చుట్టూ బండలు వేయించేందుకు భూమి పూజ



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** సేవ ఏదైనా ఆయన ముందు ఒటాడు.. మానవసేవే మాధవ సేవ అనే నానుడి కి ఆయన కొంత మేం`కైనా న్యాయం చేస్తారు అనే వాదన ప్రజల్లో బలంగా ఉంది. తనకున్న దానిలో సాటి మనిషికి ఎంతో కొంత తోడ్పాటు అందించాలన్నదే ఆయన లక్ష్యం కరోనా సమయంలో ఎంతో మంది పేదలకు తనకు ఉన్న దాంట్లో సహాయ సహకారాలు అందించి చేయూతనిచ్చారు. ఆయనే తిరుమల మహేష్ వనపర్తి పట్టణానికి చెందిన ఆయన సామాజిక సేవా కార్య క్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనదైన శైలిలో చేయూతనందిస్తుం టారు. పట్టణంలోని వెంకటేశ్వ స్వామి ఆలయంలో గుడి చుట్టూ బండలు లేవని భక్తులు, పూజారులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన గుడిచుట్టూ కంకర బెడ్డువేయించడంతో పాటు బండలు వేయ దానికి ముందుకొచ్చారు. శుక్రవారం ఆ పనులకు తిరుమతల మహేష్ పూజారులతో కలిసి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ప్రదాన పూజా రులు ప్రవీణ్ స్వామి, గురునాథ్ స్వామి, ఆలయ అధికారి గంగాధర్, జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం డైరెక్టర్ జనుంపల్లి బీచుపల్లి యాదవ్, 7వ వార్డు కౌన్సిలర్ నక్క రాములు, జంపన్న యాదవ్, తదితరులు ఉన్నారు.

## సీఐటీయు 4వ రాష్ట్ర మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ



సీఐటీయు 4వ మహాసభల గోడపత్రికలను విడుదల చేస్తున్న సీఐటీయు నాయకులు

**వనపర్తి టౌన్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** సీఐటీయు జిల్లా కార్యాలయం దగ్గర సీఐటీయు 4వ తెలంగాణ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో కార్మికుల హక్కుల కోసం చేసిన పోరాటాలను సమీక్షించుకొని, భవిస్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేసేందుకు ఈ మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం 4లేబర్ కోడ్లు తెచ్చిందని, 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందని, కార్మిక చట్టాల రక్షణ కోసం భవిస్యత్తులో ఉద్యమాలు బలోపేతం చేస్తామని అన్నారు. మతోన్మాదంపై తీర్మానాలు భవిష్యత్తులో సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసి ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని అన్ని రంగాల కార్మికులకు వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలని, హమాలీలు, ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు, తదితర కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఎం.రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఎం.రాములు, కె.సునిత, జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, మదన్, జిల్లానాయకులుడి.కురుమయ్య, నందిమలన రాములు, రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలి



**అమరచింత, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఏకాలంలో రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం భారతీయ కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ మోర్చ నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, బీజేపీ పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతుల సంక్షేమ కోసం అమలు చేస్తున్న ఫసల్ భీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని కేంద్రం రైతులకు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అలము చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ధరణి పోర్టల్ వల్ల రైతులకు సంబందించిన వేలాది భూములు పెండింగ్‌లోఉన్నాయని ధరణి లోపాలను సరి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు రెడ్డి, నరసింహులు, మంగ అనిల్, భరత్ కుమార్, నరాల సిద్దు పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



**అచ్చంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో శనివారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషులు, మహిళా బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలకు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం దేవులా తాండకు చెందిన సబావత్ బాబునాయక్ ఎంపికైనట్లు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌గౌడ్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో సబావత్ బాబునాయక్ రాణించి జిల్లాకు మంచి పేరుతీసుకోవాలన్నారు.

## నర్సరీలో మొక్కలు సిద్ధం చేయాలి


తిరుమలపల్లి గ్రామంలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ విజయ్ కుమార్

**ఖిల్లాగణపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిరుమలపల్లి గ్రామంలో నర్సరీని శుక్రవారం ఎంపీడీఓ విజయ్ కుమార్ సందర్శించారు. నాణ్యతవంతమైన మట్టితో కవర్లలో మట్టినింపి బెడ్లను సిద్ధం చేయాలని అన్నారు. హరితహారం నాటికి గ్రామస్తుల ఆకాంక్షల మేరకు మొక్కలు పెంచాలని సూచించారు. ప్రతి గ్రామంలో 10వేల మొక్కల చొప్పున మండల పరిధిలో 27వేల మొక్కలను పెంచాలని ప్రతిపాదనలు సిద్ధం చేసినటుంల ఆయన తెలిపారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సర్పంచ్ ఇందిరా తిరుమలేష్‌కు అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం హరితహారంలో భాగంగా గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు పెంచుతుందని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందిరా తిరుమలేష్, పంచాయితీ క్యాదర్శి వెంకటేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ సముద్రం రిజర్వాయర్‌లో రొయ్య పిల్లల విడుదల



**కొత్తకోట, డిసెంబర్9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కానాయపల్లి గ్రామంలో ఉన్న శంకర్ సముద్రం రిజర్వాయర్‌లో రొయ్య పిల్లలను శుక్రవారవ మత్స్యకారుల మండల అధ్యక్షులు రంగస్వామి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలను అందజేస్తుందని మత్స్యకారుల కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలని ఈ చేప పిల్లలను చెరువుల్లో, కుంటల్లో వదలడానికి ఉచితంగా అందిస్తుందన్నారు. రిజర్వాయర్‌లో 2లక్షల50వేల చేప పిల్లలను మత్స్యకారులకు అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ రెహమాన్, రానా ప్రతాప్, సురేష్, భరత్, రఘు, మన్యం, బాలరాజు, సంధ్య మన్యం, వెంకటయ్య, రామకృష్ణ, రాములు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రైవేటు బస్సు బోల్తా: ప్రయాణికులకు గాయాలు



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** హైదరాబాద్ నుండి బెంగుళూరు వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు బోల్తా పడిన సంఘటనలో పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం పెద్దమందడి మండలం వెల్టూరు సమీపంలో అర్ధరాత్రి 2గంటల ప్రాంతంలో 44వ జాతీయ రహదారిపై ప్రైవేటు ఓల్వో బస్సు బోల్తా పడి 9మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయని ప్రమాదం జరిగిన ప్రదేశంలో రోడ్డు పక్కన కారును ఆపి బోల్తా పడిన బస్సును ఘటనను చూస్తుండగానే ఆ కారును వెనక నుండి మరో డీసీఎం ఢీ కొట్టడంతో కారులో ఉన్నవారికి స్వల్ప గాయాలు అయ్యాయని అదే డీసీఎంను మరో లారీ వచ్చిఢీ కొట్టింది. గాయపడిన వారిని కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## సీఐటీయు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**కొత్తకోట, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సీఐటీయు రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్ కోరారు. శుక్రవారం పట్టణంలోని సీఐటీయు రాష్ట్ర మహాసభలకు సంబందించిన వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21నుండి 23వ తేదీ వరకు జరిగే సీఐటీయు మహాసభలు, భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని అన్నారు. సీఐటీయు కృత పోరాటంఅనే నినాదంతో దేశంలో ఐక్యపోరాట ఉద్యమాలకు రథసారథిగా నిలుస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, పెద్దరాజు, గోపాల్, రాముడు, బాలకృష్ణ, అశోక్, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**వంగూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** చారకొండ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్‌రాంగౌడ్ తండ్రి రామస్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బాల్‌రాంగౌడ్ స్వగృహానికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి బాల్‌రాంగౌడ్‌ను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మృతుడి కుటుంబం ఎంతగానో కృషి చేసిందని, ఆయన లేనిలోటు కాంగ్రెస్ పార్టీకి తీరనిదని ఆయన పేర్కొన్నారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.

## విద్యుదాఘాతానికి పాడి ఆవు మృతి

**వెల్దండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** విద్యుదాఘాతానికి గురై పాడి ఆవు మృతి చెందిన సంఘటన వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... కుప్పగండ్ల గ్రామానికి చెందిన రైతు మెరుగు కొండల్‌కు చెందిన తన పాడి ఆవు విద్యుదాఘాతానికి గురై మృతి చెందినది. మృతి చెందిన పాడి ఆవు విలువ సుమారు రూ.85వేలు ఉంటుందని, రైతును ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామ రైతులు కోరారు.

## మారుమోగిన అయ్యప్పనామస్మరణం

**వెల్దండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** స్వామియే అయ్యప్ప నామస్మరణతో మండల పరిధిలోని గొల్లొనిపల్లిలో అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమాన్ని పాలాది చంద్రశేఖర్ నివాసంలో నిర్వహించారు. పడిపూజ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, అయ్యప్పస్వాములు హాజరై ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప దీక్షపరులకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు వీరయ్య, దయాకర్, రవీందర్‌రెడ్డి, చంద్రమోహన్‌నాయక్, గజ్జెల శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.



# ఘనంగా సోనియాగాంధీ జన్మదినోత్సవం



**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో తెలంగాణ తల్లి కూడలి చౌరస్తాలో శుక్రవారం 60ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ జన్మ దిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు గంజాయిమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సోనియాగాంధీ తో సాధ్య మైందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ లో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ కి భంగపాటు తప్పదని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ మున్నూరు జయకర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, అనిల్, లింగస్వామి, అజీమ్, యాదయ్య, ప్రతాప్, బాల్‌రెడ్డి, కురుమయ్య, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.



**అమరచింత,డిసెంబర్ 9 ప్రభాతవార్త:** రాష్ట్రమిచ్చిన సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా అమరచింత పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్, పట్టణ అధ్యక్షులు ఎస్.ఎమ్ అరుణ్ కుమార్, మండల అధ్యక్షులు జుబేర్ అహ్మద్, పట్టణ ఉపాధ్యక్షులు ప్రకాశం, పోతు శ్రీధర్, నాగ నాయక్, శక్తి యాప్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్యామ్ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు పోషిగారి విష్ణు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు, తౌఫిక్, వెంకటేష్ నాయక్, టీస్ రెడ్డి, చిరు, సైమన్, తిరుపతి, సుధాకర్, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.



**శ్రీరంగాపురం,డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాములు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగిందని అన్నారు. ఉవ్వెత్తున్న లేచిన తెలంగాణ ఉద్యమంలో వస్తుందో రాదోననే ఆశనిరాశల పోరాటంలో పార్టీ సీనియర్లంతా తెలంగాణ ఇవ్వద్దని చెప్పినా వినకుండా తెలంగాణ ఇస్తం అని తెలంగాణ యాసలో చెప్పినోళ్లు తీరా ఇచ్చేటప్పుడు వంకలెన్ని పెట్టిన తెలుగు రాష్ట్రా విహజన దేశవిభజనగా పోల్చిన తెలంగాణ ఇవ్వాల్సిందేనని గట్టి నిర్ణయంతో తెలంగాణ ఇచ్చిందని, నాలుగున్నర కోట్ల ప్రజలకు విముక్తి కలిగించి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి వేముల శ్రీధర్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్, యువజన కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం యాదవ్, షేరుపల్లి రాములు, వెంవటాపుర్ ప్రవీణ్ కుమార్, గ్రామ ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, కోశాధికారి రామరాజు, శేరుపల్లి గ్రామ అధ్యక్షులు బండ్ల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు, అంజి, శటమోని గాలయ్య, వడ్డే సూరి, తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ, డిసెంబర్9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల అకాంక్ష నేరవేర్చిన ఘనత తల్లి సోనియమ్మకే దక్కిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూడావత్ మోతిలాల్‌నాయక్ పేర్కొన్నారు. డిసెంబర్ 9న సోనియమ్మ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ



కార్యాల టయంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు మూడావత్ మోతిలాల్‌నాయక్, తాలూకా కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డిల ఆధ్వర్యంలో సోనియగాంధీ పేరిట ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన సంబురాలు నిర్వహించుకొని సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియాగాంధీ మూలకారణమని, ఎపీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినప్పటికి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసిందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సోనియాగాంధీకి రుణపడి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి నాలుగున్నరకోట్ల ప్రజలకు తెలంగాణ తల్లిగా సోనియమ్మ చరిత్రలో నిలిచిపోయారని ఆయన కీర్తించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి దేశాన్ని అభివృద్ధికి వైపుకు తీసుకెళ్లారన్నారు. కార్యక్రమంలో నాయకులు తక్కళ్లపల్లి శేఖర్, శ్రీనివాస్‌యాదవ్, పుల్లయ్య,మధుసూదన్‌రెడ్డి, కొండలుయాదవ్, చందునాయక్, రమేష్‌గౌడ్, శివరాజ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

**మక్తల్,డిసెంబరు 9 ప్రభాతవార్త :** మక్తల్ మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో సోనియాగాంధి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం సోనియాగాంధి చిత్రపటానికి



క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు ప్రసంగిస్తూ సోనియాగాంధి ఒక చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కట్ట సురేష్‌కుమార్ గుప్తా, నర్వ మండల నాయకులు కృష్ణారెడ్డి, చెన్నయ్యసాగర్, పసుల నీరజ్‌కుమార్, ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, వివేక్‌వర్ధన్‌రెడ్డి, గొల్లపల్లి నారాయణ, ఎం. శ్రీనివాసులు, మందుల నరెందర్, ఎ. రవికుమార్, ముష్టిపల్లి నర్సింలు, బోయ వెంకటేష్, నాగేష్, పెద్దింటి మల్లేష్, కల్లూరి గోవర్ధన్, కున్సి అన్వర్, భూత్పూర్ చెన్నయ్య గౌడ్, రఘు, పులిమామిడి, వాకిటి శ్యాం, బహదూర్, బీసం రవికుమార్, మహమ్మద్, ఓబులేష్, కిష్టప్ప, నరసింహ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ : ఇద్దరికి గాయాలు

**కొత్తకోట, డిసెంబరు 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాలెం గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి సిమ్లా డాబా వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. పాలెం గ్రామానికి చెందిన తిరుపతిరెడ్డి ద్విచక్ర వాహనాన్ని మరో ద్విచక్ర వాహనం ఎదురుగా ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని 108 అంబులెన్స్ ద్వారా ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.

## క్రీడాకారినిని సన్మానించిన గౌడ సంఘం నేతలు

**పెద్దమందడి,డిసెంబరు 9 ప్రభాతవార్త :** పెద్దమందడి మండలం జగత్‌పల్లి గ్రామానికి చెందిన పలుస వినీషా రోలర్ స్కేటింగ్‌లో జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బంగారు, వెండి పతకం సాధించి తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్‌కు ఎన్నికైన సందర్భంగా వనపర్తి జిల్లా గౌడ ఉద్యోగ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పార్థ



సారథిగౌడ్, వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటి అధ్యక్షులు బండారు శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం గౌరవ సలహాదారు భగవంత్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్,రవిందర్‌గౌడ్, కృపానందగౌడ్ తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్‌లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలి

● నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, హాజరైన అధికారులు

**నారాయణపేట,డిసెంబరు 9 ప్రభాతవార్త :** శుక్రవారం సాయంత్రం అన్ని మండల తహసిల్దార్‌లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ధరణి పోర్టల్‌లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తహసిల్దార్‌లను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా రూపొందించిన ధరణి పోర్టల్ మీసేవ ద్వారా రైతులు ఆర్జీ పెట్టుకున్న వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. ఇప్పటివరకు ఉన్నవాటిని టిఎం 33, మ్యుటేషన్, సక్షేషన్‌లను ఒకటి, రెండుసార్లు పరిశీలించాలన్నారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే గతనెల 26,27, డిసెంబర్ 3,4వ తేదీలలో ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ క్యాంపెన్ నిర్వహించడం జరిగిందని బిఎల్‌ఓలు చాలా కష్టపడడం జరిగిందని జిల్లాలో ఇప్పటివరకు జిల్లాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల అయినప్పటి నుండి ఫారం 6,7,8లలో 14831 కొత్త ఓటరు అప్లికేషన్స్ వచ్చాయన్నారు. పరిశీలించి ఫైనల్ పబ్లికేషన్ జనవరి 5,2023న విడుదల చేస్తామన్నారు. ఈ సంవత్సరం 2022 జనవరి 5నుండి నవంబర్ 1197 మంది 18,19 వయస్సు వారు అర్హులుగా కొత్త ఓటర్లుగా గుర్తించబడరన్నారు. దరఖాస్తుదారుడు సమస్యలతో సతమతమవుతూ తమ దగ్గరకు వస్తాడని వచ్చిన వారిని సానుకూలంగా స్పందించి వారి సమస్యలను పరిష్కార దిశగా తీసుకెళ్లాలని సమావేశంలో తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పద్మజారాణి, ఏఓ నర్సింగ్‌రావు, పిఎస్ నాగేందర్, జగదీశ్వర్, ఆయా మండలాల తహసిల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థించే చేతులకన్న..సేవచేసే చేతులుమిన్న

● సాయిలలిత సేవామండలి సభ్యులు ● హజిలాపూర్‌లో వృద్ధులు,నిరుపేదలకు పంపిణీ



హజిలాపూర్‌లో దుప్పట్లు అందుకొన్న వృద్ధులతో సాయిలలిత సేవామండలి సభ్యులు

**దేవరకద్ర,డిసెంబరు 9 ప్రభాతవార్త:** ప్రార్థించే చేతులకన్న..సేవచేసే చేతులుమిన్న అని సాయిలలిత సేవామండలి సభ్యులు అన్నారు. దేవరకద్ర మండలం హజిలాపూర్‌లో శుక్రవారం వృద్ధులు,నిరుపేదలకు చలికాలం నేపథ్యంలో సాయిలలిత సేవామండలి సభ్యుల అధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సాయిలలిత సేవామండలి సభ్యులు మాట్లాడారు. నిరుపేదలను ప్రస్తుత చలికాలం సందర్భంగా ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పేదలకు సేవలు అందించడంలో కలిగే సంతృప్తి ఎనలేనిదన్నారు. 2009లో ఈ సంస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. అందరి సభ్యుల సహకారంతో అప్పటి నుండి పేదలకు అన్నదానంతో పాటు మహిళలకు చీరలు,దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే వేసవికాలంలో మంచినీటి సరఫరా,అనాధ విధ్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఇటీవల వనపర్తి జిల్లాలో గుండెకు సంబంధించి వ్యాధితో బాదపడుతున్న ఓ విధ్యార్థినికి రూ.20వేల ఆర్థికసహాయం చేసినట్లు వారు తెలిపారు. అలాగే మహబూబ్‌నగర్‌లోని అంధుల పాఠశాలలో క్రీడామైదానాన్ని సేవామండలి ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో దాదాపు 50 మందికి పైగా వృద్ధులకు,నిరుపేదలకు చలికాలం దుప్పట్లు అందించారు. దీంతో సాయిలలిత సేవామండలి సభ్యులను సర్పంచ్ బుచ్చిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో విధ్యార్థులకోసం తయారు చేసిన ర్యాక్‌ను సర్పంచ్ బుచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాయిలలిత సేవా మండలి సభ్యులు సత్యనారాయణమూర్తి,శాంతా,లీల,జ్యోతి,యశ్వంత్ గ్రామస్థులు పరందామరెడ్డి, నాగార్జున్‌నరేందర్‌రెడ్డి ,ప్రభాకర్‌గౌడ్, అంజనేయులగౌడ్,రవికిషోర్‌గౌడ్,భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ దేశానికే ఆదర్శం కావాలి

- ప్రధాని హోదాలో కేసీఆర్ ఢిల్లీ ఎర్రకోటపై జెండా ఎగరవేయాలి
- తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి
- టీఆర్ఎస్ ఉద్యమనేత సీనియర్ నాయకులు తమ్మలి రామకృష్ణ



**పెద్దమందడి,డిసెంబర్ 9 ప్రభాతవార్త:** ఎన్నో ఉద్యమాలు, కేసులు, ప్రాణ త్యాగాల వల్ల ఏర్పడిన తెలంగాణలో ఉద్యమనేత కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ 8ఏళ్ల అధికారాన్ని పూర్తి చేసుకొని దేశ రాజకీయాల్లో క్రియశీలక పాత్ర పోషించేందుకు బీఆర్ఎస్ గా అవతరించడం శుభపరిణామం అని టీఆర్ఎస్ ఉద్యమ నాయకులు మోజర్ల గ్రామానికి చెందిన తమ్మలి రామకృష్ణ అన్నారు. ప్రధాని హోదాలో సీఎం కేసీఆర్ ఢిల్లీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగరవేయాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న రైతు, ప్రజా సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా అమలు కావాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమానికి జీవం పోసి ఉవ్వెత్తున ఆకాశానికి తెలంగాణ వాదాన్ని వినిపించిన ఉద్యమకారులను కేసీఆర్ ఆదుకోవాలని ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో, టీఆర్ఎస్ పార్టీ పదవుల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. సీనియర్ లను గుర్తించి వెంటనే పదవులు కట్టబెట్టాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న జనరంజక పాలన దేశ వ్యాప్తంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో ముందుకు సాగాలని దేశ ప్రజలు కేసీఆర్ లాంటి విజన్ ఉన్న నాయకున్ని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.

## తహసీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**కెటిదొడ్డి,డిసెంబరు9 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఆదేశాల మేరకు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి సూచన మేరకు బిజెపి ఆధ్వర్యంలో రైతుల పక్షాన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో బిజెపి కిసాన్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ప్రత్యక్ష ఆందోళన కార్యాచరణ చేస్తామని తెలిపారు. వారి డిమాండ్లలో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఒక లక్ష రూపాయల వ్యవసాయ రుణమాఫీ హామీ వడ్డీతో సహా సంపూర్ణంగా అమలు చేయాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పంటల భీమా యోజన తెలంగాణలో అమలు చేయకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తనవంతు ప్రీమియం చెల్లించి ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కిసాన్‌మోర్చా అధ్యక్షుడు శ్రీపాద, మండల బిజెవైఎం అధ్యక్షుడు నందిన్నె మహదేవ్, జనరల్ సెక్రెటరీ ముంగ్లీ వీరేష్‌రెడ్డి,మార్కశ్రీను,బస్వరాజ్‌గౌడ్, తిమ్మప్ప, భీంరెడ్డి, గోవిందు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం, ఉపన్యాసం పోటీల్లో పెద్దమందడి జిల్లా పరిషత్ విద్యార్థుల ప్రతిభ

◆ జిల్లా స్థాయిలో బహుమతులు గెలుచుకున్న రిషిత, కార్తీక



డీఈఓ నుండి మెమొంటో ప్రశంసా పత్రం అందుకుంటున్న పెద్దమందడి విద్యార్థిని

**పెద్దమందడి,డిసెంబర్ 9 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో గురువారం ఖగ్రపంచ మహిళా హింసా వ్యతిరేక వారోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం, ఉపన్యాసం పోటీల్లో పెద్దమందడి జిల్లా పరిషత్ విద్యార్థినిలు ప్రతిభ కనబరిచారు. చిత్రలేఖనం పోటీల్లో 10వ తరగతి కి చెందిన బి.రిషిత జిల్లా మొదటి స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ఉపన్యాస పోటీల్లో 6వ తరగతి విద్యార్థిని పి.కార్తీక కూడా జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి తెలిపారు. గురువారం రాత్రి విద్యార్థులకు డీఈఓ రవీందర్ తదితరులు మెమొంటో, ప్రశంసాపత్రాలను అందజేశారు. గైడ్ టీచర్ మల్లేష్ ను, విద్యార్థిని లను సర్పంచ్ వెంకటస్వామి, ఉపాధ్యాయులు, ఎస్ఎమ్‌సీ చైర్మెన్ రవి విద్యార్థులను అభినందించారు.

## బీఆర్ఎస్ నాయకుడు సంజీవ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**వెల్దండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో ఓ ఇంటి నిర్మాణ విషయంలో చోటు చేసుకున్న వివాదంలో వెల్దండ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు వావిళ్ల సంజీవ్‌కుమార్‌యాదవ్‌పై కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు దాడికి పాల్పడ్డారు. ఈ ప్రమాదంలో సంజీవ్‌కుమార్‌యాదవ్‌కు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై గల యెన్నమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని సంజీవ్ కుమార్‌యాదవ్‌ను పరామర్శించి వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. సంజీవ్‌పై దాడి చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకునేలా చూస్తానని ఎమ్మెల్యే తెలిపారు. పరామర్శించిన వారిలో నాయకులు యెన్నం భూపతిరెడ్డి, జయప్రకాష్, దశరథ్ నాయక్, బృంగి ఆనంద్‌కుమార్, శ్రీనివాస్‌యాదవ్, గోవర్ధన్, ఈశ్వరయ్య, షాన్‌వాజ్‌ఖాన్, చిన్నజంగయ్యయాదవ్, భాస్కర్‌రావుతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రజాప్రతినిధులకు ఆహ్వానం



**గండీడ్,డిసెంబరు 9 ప్రభాతవార్త :** గండీడ్ మండలంలోని వివిధ గ్రామాలలో సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు భారతీయ జనతాపార్టీ బూత్ అధ్యక్షులకు సీనియర్ నాయకులకు (చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు) కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కుమారుడు (విశ్వజిత్) వివాహ ఆహ్వాన పత్రికలు మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పరిగి నియోజకర్గం బిజెపి నాయకులు మిట్ట పరమేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షులు ప్రభు, మాజీ ఆర్మీ తిరుపతిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రవికృష్ణ, రాష్ట్ర నాయకులు గిరిమోని శ్రీనివాస్, వీరు ప్రతి గ్రామనికి వెళ్లి వారికి వివాహ పత్రికలు ఇచ్చి జనవరి 3నజరిగే రిసెప్షన్‌కు ఆహ్వానించారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



**లింగాల,డిసెంబరు 9 ప్రభాతవార్త:** కబడ్డి, వాలీబాల్ క్రీడల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు శేఖర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ చిత్తూరి కృష్ణయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు చిత్తూరి విశ్వకాంత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ పొందుతున్న 15 మంది క్రీడాకారులకు క్రీడా మైదానంలో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా శ్రద్ధ చూపాలన్నారు. క్రీడల వలన శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటారని అన్నారు. చిత్తూరి విశ్వకాంత్‌కు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవింద్, జి.శ్రీనివాసులు,సుందరయ్య, శ్రీనివాసులు, పురుషోత్తం, వెంకట్‌రాజు, శంకరయ్య,జంగయ్య,పరశురాములు, పిడి స్వరూప, నిర్మల,చాంప్లి,అశ్రఫ్,సునితమ్మ, విష్ణు,నిరంజన్, రవికుమార్, రహిమా, అహ్మద్, పీఈటి అబ్దుల్లా పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత

**మక్తల్,డిసెంబరు 9 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణానికి చెందిన బి. విజయలక్ష్మి తండ్రి బి. శ్రీనివాస్‌రావు టైలరింగ్ పని చేసుకుంటు న్నాడు. తన కూతురును బ్యాంకింగ్ కోచింగ్ పంపడానికి



ఆర్థిక స్థోమత లేకఇబ్బందులు పడుతున్నాడు.ఆర్థిక సాయం అందజే యాలని మక్తల్ బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డిని కోరడం జరిగింది. ఈ విషయంపై వర్కటం జగన్నాథ్‌రెడ్డి సానుకూలంగా స్పందించి నెల నెలకు రూ. 5వేల చొప్పున ఆరు నెలల పాటు ఫీజు అందజేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థికి మొదటి నెల చెక్కును అందజేశారు. జగన్నాథరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## విజేతలకు బహుమతుల పంపిణీ



**మక్తల్,డిసెంబరు 9 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలోని స్థానిక పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన సందెపురాళ్ల పోటీలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఇందులో భాగంగా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను రిటైర్డ్ టీచర్ ఆడెం లక్ష్మన్న జ్ఞాపకార్థం కుమారులు ఆడం గోపాల్ పంపిణీ చేశారు. పోటీలలో మొదటి బహుమతి కింద 100 కేజీలు ఎత్తున కున్ని నరసింహకు 10 తులాల వెండి, రెండో బహుమతి కింద 94 కేజీలు ఎత్తిన గుడెబల్లూరుకు సూరికి ఆరు తులాల వెండి, మూడో బహుమతి కింద 90 కేజీలు ఎత్తిన వడ్వాట్ సాయిలకు మూడు తులాల వెండి, నాలుగో బహుమతి కింద 85 కేజీలు ఎత్తిన ముడుమాల్ రాముకు రూ. 500లు ప్రైజ్ మనీని అందించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త భీమాచారి, ఈఓలు శ్యాంసుందర్ ఆచారి, సత్యనారాయణ, సిఐ సీతయ్య, ఎస్సై పర్వతాలు, నేతలుఅశోక్‌గౌడ్,సిబ్బందిశ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా పాల ఉట్ల కార్యక్రమం

**నారాయణపేట,డిసెంబరు 9 ప్రభాతవార్త:** మక్తల్ పడమటి ఆంజనేయస్వామి పాల ఉట్ల కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం తిలకించడానికి రాంలీల మైదానంలో దేవస్థానం వారు పాల ఉట్లు స్థంభానికి నలువైపులా విద్యుత్ దీపాలంకరణతో అందంగా తీర్చిదిద్దారు. పాల ఉట్లను ముదిరాజ్ కులానికి చెందిన పడమటి ఆంజనేయస్వామి వారి సేవకులు (దాసరి) వాళ్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. స్థంభానికి పై భాగంలో పాలు పంచుకున్న కొత్తకుండలో పోసి వాటిని ఉట్టిలో ఉంచి స్థంభానికిపై భాగాన వేలాడదీశారు. దానికి చివరన కొబ్బరిని కట్టి ఉంచుతారు. ఆ ఉట్టిని పగలకొట్టేందుకు (దాసరి) వంశానికి చెందిన యువకులు పోటీపడతారు. దీనివల్ల తమకు ఈ సంవత్సరం మొత్తం అంతా మంచే జరుగుతుందని విశ్వాసం. ఉట్టి పగుల కొట్టిన వారికి దేవస్థానం వారు రూ. 501లు బహుమానం ఇచ్చి శాలువాతో సన్మానించారు.